క్లుప్తంగా

17న సుకృతి శతకం ఆవిష్కరణ



సిద్దిపేటజోన్: ప్రముఖ కవి, రచయిత, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈనెల 17న సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సుకృతి శతకం పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు యువకవి నల్ల అశోక్ తెలిపారు. అష్టావధాని బండకాడి అంజయ్యగౌడ్, సమస్యాపృచ్ఛక చక్రవర్తి కంది శంకరయ్య, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు ఎన్నవెల్లి రాజమౌళి, మరసం ఉపాధ్యక్షుడు ఎ.శ్రీనివాస్, ఉండ్రాళ్ల రాజేశం తదితరులు హాజరవుతారన్నారు. ఈ కరపత్రాన్ని బుధవారం సిద్దిపేట గాంధీపార్కులో ఆవిష్కరించారు.

ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రత్యేక పూజలు



పూజల్లో ఎమ్మెల్యే హరీశ్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని ప్రశాంత్ నగర్‌లో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు 'రామంచ' విద్యార్థులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని రామంచ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. బుధవారం వర్గల్‌లో జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో బాలుర విభాగంలో అన్వేష్, అవినాష్, చరణ్, బాలికల విభాగంలో బ్లెస్సీ, శృతి, ప్రీతిలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హెచ్‌ఎం భాస్కర్, ఉపాధ్యాయులు, పీఈటీ సంతోషిలు విద్యార్థులను అభినందించారు.

ఏఐఎస్‌ఎఫ్ జెండావిష్కరణ

హుస్నాబాద్: విద్యారంగ సమస్యలు, విద్యార్థుల హక్కుల కోసం సమరశీల పోరాటాలకు సిద్ధమని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని అనబేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏఐఎస్‌ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఏఐఎస్‌ఎఫ్ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భాస్కర్, భరత్, నవీన్, అశోక్, ప్రీతం, రాజేష్ ఉన్నారు.

హోల్కర్‌కు నివాళులు

గజ్వేల్‌రూరల్: లోకమాత అహిల్యాబాయి హోల్కర్ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని క్యాసారం చౌరస్తాలో అహిల్యాబాయి హోల్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరేష్‌బాబు మాట్లాడుతూ దేవాలయాల పునఃర్నిర్మాణం, ధర్మశాలల వంటి నిర్మాణాలను చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మీల శ్రీధర్, డాక్టర్ శివకుమార్, సందీప్‌కుమార్, నర్సింహ, అరవింద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న యూత్ సభ్యులు

దుబ్బాకరూరల్: మండలంలోని హబ్సిపూర్‌లో మైభారత్ యువజన విభాగం 'ఏక్ పేడ్ మాకే నామ్' ఆధ్వర్యంలో 'అమ్మ' పేరుతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మైభారత్ ప్రతినిధి లక్ష్మణ్, జోగు సాగర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు గ్రామీణ, పట్టణ యువజన సంఘాలు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, జాంబవ యూత్ సభ్యులు రాజు, బాబు, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యామ్‌లకు జలకళ..!


జిల్లాలో జోరుగా వర్షాలు



ఖాత చెక్‌డ్యాం మత్తడి

- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- నిండుకుండలా మారిన చెరువులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- పలుచోట్ల వాహనదారులకు తప్పని తిప్పలు

నంగునూరు(సిద్దిపేట): జిల్లా వ్యాప్తంగా వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ మేరకు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షానికి నంగునూరు మండలం గుండా ప్రవహించే మోయతుమ్మెద వాగు బుధవారం పొంగి ప్రవహిస్తోంది. వాగుపై ఖాత, ఘణపూర్, నంగునూరు, అక్కేనపల్లి, సిద్దన్నపేట శివారులో నిర్మించిన ఆరు చెక్‌డ్యాంలు నిండుకుండలా మారడంతో జలకళ సంతరించుకుంది. దీంతో వాగు పరివాహక ప్రాం



అక్కేనపల్లి కాజ్‌వే వద్ద ప్రవహిస్తున్న వరద

తాల రైతులు గంగమ్మకు హారతి పట్టి పూజలు చేశారు.

చెరువులకు జలకళ..

అక్కన్నపేట(హుస్నాబాద్): వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కుంటలు, చెరువులకు జలకళ సంతరించుకున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతా



చౌటపల్లిలో నిండిన చెరువు

వరణ శాఖ హెచ్చరిస్తున్న క్రమంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

అప్రమత్తంగా ఉండండి..



భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి. మోయతుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని, ఖాత, ఘణపూర్, అక్కేనపల్లి వాగులోకి ఎవ్వరు దిగవద్దు. సెల్ఫీల పేరిట దుస్సాహసాలు చెయవద్దు. అక్కేనపల్లిలోని బుడగ జంగాల కాలనీ సందర్శించాం. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇండ్లను ఖాళీ చేసి రైతు వేదిక వద్దకు వస్తే వసతులు సమకూరుస్తాం. సహాయం కావాలంటే సంప్రదించాలి.

– తహసీల్దార్ సరిత

చిన్నకోడూరులో..

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలో కురిసిన భారీ వర్షాలకు రైల్వే అండర్ బ్రిడ్జి జలమయమైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే బ్రహ్మణ చెరువు అలుగు పారి కల్వర్టుపై నుంచి పారడంతో ముందస్తుగా వాహనాలను నిలిపివేశారు.



చిన్నకోడూరు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద జలమయం



ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

యూరియా సరఫరాలో విఫలం

చిన్నకోడూరు(సిద్దిపేట): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయడంలో విఫలమైందని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ అన్నారు. ఈ మేరకు యూరియా కొరతను నిరసిస్తూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సలీమ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి, ప్యాక్స్ చైర్మన్లు కనకరాజు, సదానందం, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే కొరత..

సిద్దిపేటరూరల్: పదేళ్లలో యూరియా కొరత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యూరియా లభించక రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. బుధవారం బీఆర్‌ఎస్ రూరల్ మండల అధ్యక్షుడు యాదయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ స్వామికి వినతిపత్రం అందజేశారు.



రూరల్ తహసీల్దార్ స్వామికి వినతిపత్రం అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఈ కార్యక్రమంలో మాజీ సూడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చందర్ రావు పాల్గొన్నారు.

రైతుల నిరీక్షణ..

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని అల్లీపూర్ రైతు సేవా కేంద్రం వద్ద యూరియా కోసం బుధవారం ఉదయం 6 గంటల నుంచి రైతులు పడిగాపులు కాశారు.

సస్యరక్షణతో అధిక దిగుబడి

సిద్దిపేటరూరల్: సమగ్ర సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు పొందవచ్చని ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి సునీత అన్నారు. బుధవారం మండల పరిధిలోని పుల్లూరు రైతువేదికలో సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మొక్కజొన్న, ఖరీఫ్ పంటల సాగుపై రైతులకు, పురుగుల మందు డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి సునీత మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకై చేపట్టాల్సిన చర్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు వెంకటరెడ్డి, ఉదయ శంకర్, హొన్నప్ప గౌడ్, శాస్త్రవేత్త పల్లవి, ఏడీఏ పద్మ, మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏఈఓ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి..

అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

బెజ్జంకి(సిద్దిపేట): రానున్న మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశముందని, పాఠశాలలు, ఆస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం సందర్శించారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది హాజరు, ఓపీ రిజిస్టర్ పరిశీలించారు. ఈ కార్యక్ర



రిజిస్టర్ పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ గరిమా

మాలలో వైద్యాధికారి మాధురి, పీఓ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ఏడేళ్ల నిరీక్షణకు తెర

కేశనాయక్‌తండాలోనే జీపీ భవన నిర్మాణం

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని కేశనాయక్‌తండాలో ఎట్టకేలకు జీపీ భవన నిర్మాణానికి అడ్డంకులు తొలగడంతో ఏడేళ్ల నిరీక్షణకు తెరపడింది. బుధవారం ఎంపీఓ గుగులోతు మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కేశనాయక్‌తండాలోనే గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు లావుడ్యా రవి, మోహన్ మాట్లా



కేశనాయక్‌తండాలో ఎంపీడీఓ జయరాం

డుతూ రూ.20లక్షల వ్యయంతో జీపీ భవనం, రూ.8లక్షల వ్యయంతో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి భూమి పూజకు శ్రీకారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భానోతు జయరాం, పంచాయతీ కార్యదర్శి మహేష్‌రెడ్డి, నాయకులు భాస్కర్, దేవన్‌నాయక్, రవి పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

దుబ్బాక: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని సీఐ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ కీర్తి రాజు, అధ్యాపకులు నాగేశ్వర రావు, వెంకటేశ్వర్లు, స్వాతి, సునిత, వెంకట్‌రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, రఘునందన్‌రెడ్డి, రాజశేఖర్, చందన ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

నంగునూరు(సిద్దిపేట): మండలంలోని రాజగోపాలపేట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు బుధవారం ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ గోవర్ధన్ పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిని పారదోలాలి

మద్దూరు(హుస్నాబాద్): డ్రగ్స్ మహమ్మారిని పారదోలాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం కళాశాలల్లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

భూంపల్లిలో..

మిరుదొడ్డి(దుబ్బాక): సిద్దిపేట సీపీ ఆదేశాల మేరకు మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో బుధవారం పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి నష్టాలపై పోలీసులు అవగాహన కలిగించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఐ శ్రీనివాస్

కార్యక్రమాల్లో మిరుదొడ్డి ఎస్‌ఐ సమత, భూంపల్లి ఎస్‌ఐ హరీష్, పోలీస్ సిబ్బంది శేఖర్ పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎస్‌ఐ సౌజన్య కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం డ్రగ్స్ నివారణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సభ్యురాలు పద్మ, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సదానందం ఉన్నారు.

క్రీడా దుస్తుల అందజేత

దుబ్బాకరూరల్: అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని చిన్ననిజాంపేటలో దాత నరేష్, స్వామి సహకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు, ఐడీ కార్డులు, బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ చైర్మన్ కైలాష్ హాజరై విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ అంజయ్య, హెచ్‌ఎం నారాయణ పాల్గొన్నారు.

కోతకు గురైన రోడ్డు



అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని బొడిగెపల్లి రోడ్డు కోతకు గురైంది. అయితే, 'రోడ్డు వేసి..కల్వర్టులు మరిచి'..అంటూ గతంలో సాక్షిలో కథనాన్ని ప్రచురించగా.. ప్రస్తుతం రోడ్డు కోతకు గురవడంతో గ్రామస్తులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి రూ.1.50కోట్లతో నిర్మించిన రోడ్డు కొంతమేరకు పూర్తిగా కోతకు గురింది. దీంతో బుధవారం తహసీల్దార్ అనంతరెడ్డితో పాటు అధికారులు రోడ్డును పరిశీలించారు.

ఉత్సాహంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

హుస్నాబాద్: ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సురక్షితంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం పట్టణంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ ర్యాలీని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ మేరకు మహాత్మగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు, జిల్లా కార్యదర్శి కుమారస్వామి, నాయకులు వీరాచారి, నరేష్, వెంకటేష్, నాగార్జున్, రాం ప్రసాద్, రాజేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో..

చేర్యాల(సిద్దిపేట): ప్రతి ఒక్కరూ జాతీయ భావ



హుస్నాబాద్: తిరంగా ర్యాలీలో బీజేపీ నాయకులు

స్ఫూర్తితో ముందుకు సాగాలని బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులుగౌడ్ అన్నారు. బుధవారం రాష్ట్ర పార్టీ, జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ సూచనల మేరకు పట్టణంలో తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి



ములుగు గ్రామపంచాయతీ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

ములుగు(గజ్వేల్): ములుగులో ప్రమాదవశాత్తు స్తంభంపై నుంచి కిందపడి కొమ్ము యాదగిరి మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మహేష్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ములుగు గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలన్నారు. అనంతరం ఎంపీడీఓ మేరీ స్వర్ణకుమారి హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కొమురయ్య, కనకవ్వ, దశరథ, నగేష్, ప్రభాకర్, మల్లేష్, ఎల్లం, బాబురావు, చంద్రం, యాదగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

దుబ్బాకరూరల్: అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని చిట్టాపూర్‌లో ప్రీప్రైమరీ స్కూల్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంజయ్య, మాజీ సర్పంచ్ రాజయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను ప్రారంభిస్తున్న వెంకటయ్య

సంక్షిప్త వార్తలు

◆ మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు సిద్ది పేట కోర్టు జరిమానా విధించింది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల వాహన తనిఖీలు నిర్వహించగా 44 మంది పట్టుబడ్డారని సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్, ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వీరిని సిద్దిపేట కోర్టులో హాజరుపర్చగా బుధవారం విచారణ జరిపిన జడ్జి వారికి రూ.79 వేల జరిమానా, ఒకరికి ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.

◆ ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): భారీ వర్షాలకు మండలంలోని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నిర్మల అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాంరెడ్డి, ఏఓ వసంతరావు, వెటర్నరీ వైద్యురాలు శ్వేత, వైద్యుడు సత్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఆరోగ్య ఉపకేంద్రం సందర్శన

మద్దూరు(హుస్నాబాద్): ఆరోగ్య ఉపకేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని దూలిమిట్ట తహసీల్దార్ మధుసూదన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆయన సందర్శించారు.

◆ బీఆర్‌ఎస్ నాయకుల పరామర్శ

తొగుట(దుబ్బాక): మైసమ్మ అమ్మవారి పేరున విడిచిన దున్నపోతులతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇటీవల మైసమ్మ పోతు దాడిలో గాయపడిన లింగాపూర్‌కి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు యాదగిరిని బుధవారం ఆయన పరామర్శించారు. ఆయనతోపాటు అశోక్, శ్రీశైలం, సంతోష్, స్వామి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

◆ కార్పొరేట్ల దిష్టిబొమ్మ దహనం

కొమురవెల్లి(సిద్దిపేట): కార్పొరేట్ల దోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో కార్పొరేట్ల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి శారద, ఇస్తారి, రవీందర్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఈసీ సమాధానం చెప్పాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఓటర్ల జాబితాలో వ్యత్యాసాలకు సంబంధించి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రడం కిరణ్‌కుమార్‌రావు అన్నారు.

◆ సీతారాంపల్లి సీసీరోడ్డుకు ఎంపీ నిధులు

వర్గల్(గజ్వేల్): మండలంలోని సీతారాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్డు మంజూరు చేయాలని బీజేపీ నాయకులు ఎంపీ రఘునందన్‌రావును కోరారు. బుధవారం మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, రేణుదాస్, శ్రీకాంత్, రామాంజనేయులు ఎంపీని హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ మేరకు రూ.13 లక్షలతో అంచనా వేయగా.. నిధుల మంజూరుకు ఎంపీ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

◆ కంప్యూటర్ శిక్షణ సర్టిఫికెట్ల అందజేత

చేర్యాల(సిద్దిపేట): స్థానిక ఇండియా మిషన్ కాంపౌండ్ ఆవరణలో ఐఎంఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ నిర్వహించారు. ఈ మేరకు బుధవారం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నిర్వాహకులు ధనుంజయ రెడ్డి, ప్రిన్సిపాల్ సుశీలరెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఐ ఫీల్డ్‌కమిటీ అధ్యక్షుడు డేవిడ్, సభ్యులు జాన్‌బాబు, పీటర్, మోహన్ రెడ్డి, కుమార్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ ఫుట్‌బాల్ పోటీల్లో రాణించాలి

గజ్వేల్‌రూరల్: ఫుట్‌బాల్ పోటీల్లో రాణించాలని ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాంగారి గణేష్ పేర్కొన్నారు. ఈనెల 17 నుంచి చండీగఢ్‌లో జరగనున్న బాలికల సబ్‌జూనియర్ నేషనల్ ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొనే క్రీడాకారులకు గజ్వేల్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు సునీత్ జర్సీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ నర్సింలు, వైస్ ప్రెసిడెంట్ సుగుణాకర్‌రెడ్డి, సభ్యులు చక్రపాణిగౌడ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ రైతులు అప్రమత్తంగా ఉండాలి

నంగునూరు(సిద్దిపేట): రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పశుపోషకులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి ప్రశాంత్‌రెడ్డి సూచించారు.

◆ దుబ్బాకలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

దుబ్బాకటౌన్: రానున్న రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో మండల పరిషత్, మున్సిపల్, రెవెన్యూ, ఆరోగ్య, విద్యుత్, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సంజీవ్ కుమార్ అన్నారు. ఈ మేరకు దుబ్బాక తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర శర్మ, మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, ఎస్‌ఐ కీర్తిరాజు, ఎంపీఓ నరేందర్ రెడ్డి, విద్యుత్ ఏఈ కనకరాజు ఉన్నారు.

◆ ఉపాధ్యాయులకు శిక్షణ

సిద్దిపేటఅర్బన్: మండలంలోని తడ్కపల్లి విద్యారణ్య ఆవాసంలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు విద్యారణ్య ఆవాస విద్యాలయ కార్యదర్శి నారాయణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సరస్వతి విద్యాపీఠం అనుబంధ విద్యా సంస్థల్లోని ఉపాధ్యాయులకు ప్రతి ఏడాది రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది తడకపల్లి ఆవాస విద్యాలయంలో ఈ నెల 16, 17 తేదీలలో ఉంటుందన్నారు. ఈ తరగతులకు సుమారు 200 మంది ఉపాధ్యాయులు హాజరవుతారన్నారు.

◆ కంది పంటపై రైతులకు అవగాహన

దుబ్బాకరూరల్: తోర్నాల రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి ఆధ్వర్యంలో అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని చిట్టాపూర్‌లో రైతులకు కంది పంటపై అవగాహన కల్పించారు.

◆ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

గజ్వేల్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని టీవైఆర్ ఫౌండేషన్ లైబ్రరీ అండ్ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ రాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు నాలెడ్జ్ సెంటర్‌లో చదివి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు సాధించిన వారికి బుధవారం అభినందనలు తెలిపారు.

◆ అమరుల త్యాగాలు మరువలేనివి

చేర్యాల(సిద్దిపేట): కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడి అమరులైన వారి త్యాగాలు మరువలేనివని కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్‌కుమార్ అన్నారు. అమరవీరుల యాదిలో భాగంగా ఈ నెల 2 నుంచి 18 వరకు సామాజిక చైతన్యయాత్ర బైక్‌ర్యాలీ కొనసాగుతుందన్నారు.

◆ ప్రజలకు అందుబాటులో ఉండండి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలని ఆ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరికృష్ణ సూచించారు.

◆ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): గ్రామాలభివృద్ధికి వెచ్చించిన పెండింగ్ బిల్లుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని మండల మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జిల్లెల అశోక్‌రెడ్డి, తెలంగాణ క్రాంతిదళ్ వ్యవస్థాపకుడు పృథ్వీరాజ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

◆ శ్రమదానం బాటలో 'యువత'

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని ధర్మారానికి వెళ్లే రోడ్డుకు ఇరు వైపుల చెట్లు ఏపుగా పెరగడంతో బస్సు రోడ్డుపైనే నిలిచిపోయింది.దీంతో బుధవారం యువత రోడ్డుపై కొమ్మలను తొలగించారు. అలాగే వర్షాలతో మునిగడప నుంచి బస్వాపూర్‌కు వెళ్లే రోడ్డుపై మత్తడి నిండింది. వెంటనే కార్యదర్శి ప్రశాంత్ రాకపోకలను బంద్ చేయించారు.